# "పోలీసు"తో అభివృద్ధి, "విప్లవం" మావోయిస్టులతో వినాశనం!

## మావోలకు క్రమంగా ఆదరణ తగ్గుతుంది

## చింతపల్లి ఏ ఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్

## మారుమూల కన్నవరం వద్ద నక్సల్స్ డంప్ స్వాధీనం





**కొయ్యూరు పెన్ పవర్ జూలై 13**

ఏజెన్సీ మారుమూల నక్సల్స్ ప్రభావిత గ్రామాల్లో పోలీసులతోనే నిజమైన అభివృద్ధి విప్లవం వచ్చిందని, మావోయిస్టు చర్యలతో అంతా వినాశనమే మిగిలిందని చింతపల్లి ఏఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్ అభిప్రాయపడ్డారు. శనివారం మండలంలోని కొయ్యూరు మంప పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఏ ఎస్పి స్థానిక సీఐ ఎస్ఐలతో కలిసి రూ . 39 లక్షల తో నిర్మించిన పోలీస్ బ్యారెక్స్ భవనాన్ని ప్రారంభించారు. అటుపై ఇటీవల మండలంలోని బూదరాళ్ల పంచాయితీ కన్నవరం వద్ద పోలీసులను మట్టు పెట్టడమే లక్ష్యంగా అమర్చిన నక్సల్స్ డంప్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఏ ఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ... అభివృద్ధిని కోరుకుంటున్నా ఏజెన్సీలో ప్రజలు క్రమంగా వ ా ఎో ం ు ు స ్ ట ల క ్ ు దూరమవుతున్నారన్నారు. విప్లవం అంటే విద్య ,వైద్యం, వ్యాపారం తదితర రంగాల్లో తీసుకురావాలి తప్పా, ఏజెన్సీలో వినాశనం సృష్టించడం, అభివృద్ధికి కానరాకుండా చేయడం విప్లవం ఎలా అవుతుందని? ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీలో అభివృద్ధి, గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా పోలీస్ శాఖ సదరం, మెడికల్ క్యాంపులు, డ్రైవింగ్, ఆధార్ క్యాంపులు, వంటి కార్యక్రమాలు నిర్వహించి గిరిజనుల విశ్వాసాన్ని చురగుంటుంది అన్నారు. పోలీస్ లక్ష్యంతో గిరిజనులు ఏకీభవించారన్నారు. మావోయిస్టులకు ఎటువంటి ఆదరణ లేదన్నారు. బాక్సైట్ కోసమే రోడ్ల నిర్మాణం అని ప్రచారంలో వాస్తవం లేదని, ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలు జరగడం లేదని అయిన వివరించారు. గిరిజనులకు విద్య, వైద్యం, సెల్ టవర్లు, రోడ్లు, తాగునీరు, విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఎవరైనా పనిచేయాలని, నక్సల్స్ కు చేతనైతే ఈ దశగా విప్లవం సాధించాలని ఆయన సూచించారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలే అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

**నజీవన ప్రవంతిలోని రండి: చింతపల్లి ఏ ఎస్పి**

ఎటువంటి లక్ష్యం లేని మావోయిజాన్ని, అజ్ఞాత జీవితాలను విడనాడి నక్సల్స్ జనజీవన ప్రవంతిలో కలవాలని చింతపల్లి ఏ ఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్ పిలుపునిచ్చారు. గిరిజనుల ఆదరణ నమ్మకం విశ్వాసం కోల్పోయిన తరువాత సాధించేది ఏముందని? ఆయన మావోయిస్టులను ఉద్దేశించి ప్రశ్నించారు. హింస మార్గంతో సాధించేది శూన్యమని, అహింస ,అభివృద్ధి మార్గమే మంచిదని ఆయన హితవు పలికారు. అటుపై ఇటీవల స్వాధీనం చేసుకున్న డంప్ లోని రెండు కిలోల కార్డెక్స్ వైర్, ఒక ప్యాకెట్ బ్లాక్ ఎలక్ట్రిక్ వైర్, ఒక ప్యాకెట్ రెడ్ ఎలక్ట్రిక్ వైర్, 5 ప్లగ్గులు, రెండు స్విచులు, ఒక కటింగ్ ప్లేయర్, ఒక చిన్న బ్యాటరీ, ఒక జత షూ, 5 ఎంసీలు ప్యాకెట్లు, ఒక రెడ్ కలర్ ప్లాస్టిక్ టేప్, రెండు బ్లాక్ టెంట్లు, నిషేధిత మావోయిస్టు సాహిత్యం ప్రదర్శించారు. కాగా ఈ డంప్ స్వాధీనంలో రిస్క్ తీసుకున్న మంప ఎస్సై లోకేష్ కుమార్, ఆర్ ఎస్ ఐ అప్పలరాజు నేతృత్వం వహించిన సీఐ వెంకటరమణ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంప అదనపు ఎస్సై దేవుడు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## 170 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో

# విశాఖ ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనులు

### పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్





**విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 13**

జి వి.ఎం.సి పరిధి రక్షణ నియోజకవర్గం 170 కోట్ల రూపా యల కేంద్ర ప్రభుత్వ నిధులతో విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ లో జరుగుతున్నటువంటి ఆధునీకరణ పనులను నూతన విశాఖ జిల్లా కలెక్టర్ హరేందర్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మోడ్రన్ ఫిష్ మార్కెట్ నందు మంచినీటి సదుపాయం 11 వ నెంబర్ వరకు నంబర్ జెట్టి వరకు త్రాగునీటి వసతి కల్పించాల ని విశాఖ పోర్టు , జీ.వీ.ఎం.సీ అధికా రులను ఆదేశించారు. ఫిషింగ్ హార్బర్ లోనే మరమ్మ త్తులు చేసుకోవడానికి సరైన సదుపాయం లేదని డ్రై డాక్ లో ఉన్నటువంటి ట్రాలీలను రిపేర్ చేపించాలని, హార్బర్లో ప్రమాదాలు, అవ సరాలకు అనుగుణంగా క్రేన్ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ నరేంద్ర ప్రసాద్ దృష్టికి అసోసియేషన్ అధ్యక్షుడు జానకిరామ్ తీసుకొని వెళ్లారు. ట్రాఫిక్ సమస్య హార్బర్ లో అధికంగా ఉందని ట్రాఫిక్ పోలీసులు సహకారంతో ఆటోలను ఫిషింగ్ హార్బర్లోకి రాకుండా నిరోధించాలని, అనవసరంగా పేరుకుపోయి నటువంటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని, మత్స్య వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా జీ.వీ.ఎం.సీ అధికారులను వేస్ట్ మేనేజ్మెంట్ ఫెసిలిటీ కొరకు అవసరమైన డస్ట్ బిన్లు ఏర్పాటు చేసి ఎప్పటిక ప్పుడు వ్యర్థాలు హార్బర్ లో లేకుండా చూడాల ని జీవీఎంసీ అధికారులను కలెక్టర్ ఆదేశించా రు. ఫిషింగ్ హార్బర్ లో జరుగుతున్నటువంటి ఆధునీకరణ పనులను విశాఖ పోర్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ వికాస్ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు వివరించారు. చేపలు వేలంకేంద్రం షెడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గారిని కోరగా రెండు నెలల కాలం లో పూర్తిస్థాయిలో చేపలు విక్రయ వేలం కేంద్రం ను అందుబాటులోకి వినియోగంలో తీసుకొని వస్తామని పోర్ట్ అధికారులు, జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ విజయకృ ష్ణ, జీ.వీ.ఎం.సీ వాటర్ సప్లై రవి, విశాఖ పోర్టు అథారిటీ ఈ ఈ అరుణ్ కుమార్, జే.ఇ.విశ్వ నాథ్. వాటర్ సప్లై ఇ ఇ శేఖర్, ఎఫ్ డి ఓ ఆశాజ్యోతి, డాల్ఫిన్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి వీర్రాజు, కార్యదర్శి వలిశెట్టి చిన్న, సూరాడ సత్తిబాబు, గుంటు దానయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్న సమారాధన

**గాజువాక, పెన్ పవర్, జూలై 13**

జీవీఎంసీ పరిధి 65 వ వార్డ్ వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ప్రతివారం జరిగే అన్న సమారాధనను ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ సేవకులు ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూదే రాజు హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షం లు భక్తులందరిపై ఉంటాయని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం సహాయం చేసే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, గొరుసు రామలక్ష్మి, సావిత్రి,పండూరి సత్యవతి, చిన్నమ్మలు, కాంతమ్మ, బొబ్బిలి స్వాతి, పద్మావతి, కుంద్రం చిట్టమ్మ, శరగడం సావిత్రమ్మ, లక్ష్మమ్మ, భవాని, చాందిని, మంగ, పండూరి అరుణ, చుక్క జగదీశ్వరి, గవర లక్ష్మి మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మెట్టగూడ లో పాఠశాల మంజూరు చెయ్యాలి

**మెట్టగూడ విద్యార్థులకు వర్షం పడితే పాఠశాల బంద్**


**విద్యార్థులు ప్రాణాలు తెగించి గెడ్డ దాటుతున్న పరిస్థితి**

**గ్రామంలో పాఠశాలలేక రోజు 3 కిలోమీటర్లు నడుస్తున్న విద్యార్థులు.**

**గత ఐటిడిఏ పీఓ వినయ్ చంద్ ఏర్పాటు చేసిన పాఠశాల మరల కొనసాగించాలి**

**పాఠశాల మంజూరుకు గతంలో ఐటిడిఏ స్పందనలో పెడితే కనీస స్పందనే లేదు.**

**పాఠశాల ఏర్పాటుకు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాధ్ డిమాండ్**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 13**

వర్షం పడితే చాలు ఆ గ్రామ విద్యార్థులకు పాఠశాల బంద్. తప్పని పరిస్థితుల్లో పాఠశాలకు వెళ్లాలంటే ప్రాణాలను అర చేతుల్లో పెట్టుకుని మూడు కిలోమీటర్లు వేరే గ్రామ పాఠశాలకు వెళ్లి రావాల్సిన పరిస్థితి. గతంలో ఆ గ్రామానికి పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వినయ్ తాత్కలిక పాఠశాల ఎన్ ఆర్ ఎస్ టి సి మంజూరు చేసినప్పటికీ తదుపరి కాలంలో వాటిని ఎత్తేసిన వైనం. గత ప్రభుత్వంలో పాడేరు ఐటిడిఏ స్పందన కార్యక్రమంలో ఈ పాఠశాల విషయమై వినతి పత్రం అందజేసిన కనీస స్పందన లేని పరిస్థితి నెలకొందని పంచాయతీ సర్పంచ్ ఆవేదన. వర్షాకాలంలో విద్యార్థులు పాఠశాల కెళ్ళి వచ్చేంత వరకు ఏం జరుగుతాదో అని భయం గుప్పెట్లో విద్యార్థుల తల్లి దండ్రులు. శనివారం పంచాయతీ సర్పంచ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాత్రికేయులకు తెలిపిన వివరాల ప్రకారం... అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం గ్రామ పంచాయితీ, మెట్టగూడ గ్రామం నుండి సుమారు 14 మంది విద్యార్థులు పక్క గ్రామమైన లక్ష్మీపురం పాఠశాలకు వెళ్లి చదువుకుంటున్నారు. ఇరువైపులా సుమారు మూడు కిలోమీటర్లు నడిచి మార్గమధ్యంలో పారె గెడ్డ దాటి రాకపోకలు నిత్యము కొనసాగిస్తుంటారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ మెట్టగూడలో పాఠశాల లేకపోవడంతో 14 మంది విద్యార్థులు రెండు వైపులా మూడు కిలో మీటర్లు దూరంలో ఉన్న లక్ష్మీపురం ఎంపిపి పాఠశాలలో కాలినడకన ఘాటి రహదారిలో వచ్చి చదువుతున్నారని, ఈ ఘాటి ఎక్కడమే కాకుండా ఈ గ్రామాల మధ్య పెద్ద పారె గెడ్డ ఉందనీ, వర్షాకాలంలో గెడ్డ దాటాలంటే చాల కష్టంగా ఉంటుందన్నారు. వర్షాకాలం ప్రమాదకరస్థాయిలో ఈ గెడ్డ వరద ఉధృతికి వాగు పొంగి ప్రవహిస్తుంటాయి అన్నారు. ఈ మార్గంలో విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాగించడం ప్రమాదకరం కావడంతో వర్షాకాలంలో విద్యార్థులు వరద ఉద్ధృతి తగ్గేంత వరకు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. గతంలో తాను వైస్ ఎంపీపీ గా ఉన్న సమయంలో పాడేరు ఐటిడిఏ లో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో మెట్టగూడలో పాఠశాల మంజూరు చేయాలని అప్పటి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా పని చేసిన వినయ్ చంద్ కు వినతి పత్రం అందజేయగా స్పందించిన అప్పటి ప్రాజెక్టు అధికారి ఒక సంవత్సరం పాటు ఎన్ ఆర్ ఎస్ టి సి తాత్కలికంగా పాఠశాల ఏర్పాటు చేశారని, అది మరల



కొనసాగించి ఉంటే ఈ విద్యార్దులకు ఇన్ని కష్టాలు ఉండేది కాదన్నారు. అప్పట్లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లక్ష్మీపురం పంచాయతీలో నాలుగు గ్రామాలకు మొంజాగూడ, మెట్టగూడ, లక్ష్మీపురం, దొరగూడ గ్రామాలకు ఎన్ ఆర్ ఎస్ టి సి పాఠశాలలు మంజూరు చేశారని అయితే ఇప్పటికి లక్ష్మీపురం ఎంపిపి పాఠశాల, దొరగూడ ఎంపిపి పాఠశాల రెగ్యులర్ పాఠశాలగా కొనసాగుతుందని, మెట్టగూడ, మొంజాగూడ పాఠశాలలు ఎత్తివేశారన్నారు. మెట్టగూడలో కూడ పాఠశాల కొనసాగించి ఉంటే బాగుండేదని, ఇప్పుడు విద్యార్థులకు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. ఈ పాఠశాలల విషయమై గత వైసిపి ప్రభుత్వం హయంలో కూడ పాఠశాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఐటిడిఏ పాడేరులో స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేసిన కనీస స్పందన లేకుండా పోయిందన్నారు. ఈ కొత్త ప్రభుత్వం అయిన స్పందించి విద్యార్థుల కష్టానీ గుర్తించి మెట్టగూడ గ్రామాంలో పాఠశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయం పై వ్రాతపూర్వకంగా మీ కోసం కార్యక్రమంలో పిర్యాదు చేస్తానని చెప్పారు. మెట్టగూడ పాఠశాల విషయమై విద్యాశాఖ లక్ష్మీపురం సిఆర్పి గడుతుల ఈశ్వరరావుకు వివరణ కోరగా.. గతంలో ఎన్ ఆర్ ఎస్ టి సి క్రింద తాత్కాలికంగా పాఠశాల కొనసాగిందని, ఎన్ ఆర్ ఎస్ టి సి పాఠశాల కొనసాగాలంటే తప్పకుండా 20 మంది విద్యార్థులు ఉండాలనే నిబంధన ఉందని, అయినప్పటికీ మెట్టగూడ పాఠశాల విషయము సర్వే చేసి నివేదికను అధికారులకు అందజేస్తామన్నారు. మెట్టగూడలో పాఠశాల ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తమ గ్రామంలో పాఠశాల మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు మర్రి సిబో, వంతాల లుక్ నాథ్, వంతాల సాదురాం, గిర్లియ బుద్ధు, కొర్ర సద్దు, వంతాల గోపాల్ తదితరులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# మొట్టమొదటి సారిగా సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం

### పదోన్నతిని పొందిన సిబ్బందిని వారి కుటుంబసభ్యుల సమక్షంలో సన్మానించిన నగర పోలీసు కమీషనర్ డా. శంఖ బ్రాత బాగ్చి







**విశాఖ సిటి, పెన్ పవర్, జులై 13**

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ నందు మొట్టమొదటి సారిగా సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధా న్యం ఇస్తూ నగర పోలీసు కమీషనర్ డా.శంఖ బ్రాత బాగ్చి, ఐ.పి.ఎస్. కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ నగర పోలీసు కమిషనరేట్ కు చెం దిన పదోన్నతి పొందిన 19 మంది సిబ్బం దికి సత్కరించి, పదోన్నతి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేయడం జరిగినది. నగర పోలీసు కమిషనరేట్ కు చెందిన 07 మంది సివిల్ హెడ్ కానిస్టేబుళ్ళు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు గా పదోన్నతి పొందారు అదేవిధ ముగా 10 మంది సివిల్ కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుళ్ళు గా, 02 ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబు ళ్ళు,ఆర్మడ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుళ్ళుగా పదోన్నతి పొందడం జరిగినది,సిబ్బంది సంక్షే మం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సిపి గారు పోలీసు శాఖ నందు పదోన్నతి పొంద సదరు పదిహేడు మంది సిబ్బందిని వారి కు టుంబ సభ్యులతో పాటుగా నగర పోలీసు సమావేశ మందిరం (టెంపుల్ ఆఫ్ లెర్నింగ్) కు ఆహ్వానించారు, అనంతరం పదోన్నతి పొందిన సిబ్బంది మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఏర్పాటు పట్ల సభాముఖంగా తమ హర్షం తెలియజేశారు.అనంతరం సి.పి .మాట్లాడుతూ ముందుగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, పోలీసు శాఖలో సిబ్బంది అందరూ ఎండలో, వానలో, తుఫానులలో, నక్సలైట్ కూంబింగ్ లో,అనేక విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవ చేయడానికి, లా %ఇ% ఆర్డర్ సంరక్షణ కొరకు, నేరాలు కనిపెట్టడానికి ప్రాణాలు లెక్కచేయకుం డా విధులు నిర్వహిస్తారు,నేను ఒక సీనియర్ ఐ.పి.ఎస్., అధికారిగా ఇటువంటి చాలా అనుభవాలు చూసాను, పోలీసు శాఖలో సిబ్బందికి తమ సర్వీస్ లో ఒకటి, లేదా రెండు పదోన్నతలు వస్తాయని కొందరికి అవి కూడా రావని అందుకే ప్రభుత్వం ఇన్క్రిమెంట్ల రూపం లో మరో వెసులుబాటు కల్పించింది అని అన్నా రు, కాబట్టి సిబ్బందికి వచ్చే ఈ పదోన్నతిని సిబ్బంది సర్వీస్ అంతటా గుర్తుంచుకొనేలా చేయాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమం చేపట్టడం జరిగినదని, ఉద్యోగులు తమ విధు లు విజయ పథంగా నిర్వహించుటకు ప్రధాన కారణం వారి కుటుంబం కాబట్టి ,ఈ కార్యక్రమం నందు పదోన్నతిని పొందిన సిబ్బందిని వారి కుటుంబసభ్యుల సమక్షంలో సన్మానించడం జరుగుతుంది, పోలీసు సిబ్బందితో పాటు గా పోలీసు కుటుంబ సభ్యులు వారి విలువైన కుటుంబ సమయాన్ని త్యాగం చేయడం వలనే దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పోలీసుకు మంచి పేరు వచ్చిందని,ఈ విధముగా మిమ్మల్ని సత్క రించడం నాకు కూడా గర్వంగా ఉందనీ, చివర గా ఈ కార్యక్రమం మీరందరూ స్ఫూర్తి గా తీసు కొని, మీ తరువాత వారికి కూడా స్ఫూర్తునిస్తూ విధులు నిర్వహించాలని, నగరంలో గంజాయి, ఇతర డ్రగ్స్ ప్రధాన సమస్యగా ఉందనీ వాటిపై ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టడం జరిగి నదని, డైనమిక్ చెక్ పోస్టులు పెట్టడం, డికోయ్ పార్టీస్ పెట్టడం, మెన్ పవర్ పెంచడం, చాలా చోట్ల లైటింగ్ పెంచడం, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం, పోదలను తొలగించడం వంటి చర్యలు చేపడుతున్నామని, మీరందరూ ప్రతీ కానిస్టేబుల్, హోం గార్డ్ కూడా చేయి చేయి కలిపి నగరం నందు గంజాయి ఇతర డ్రగ్స్ ను నిర్వీర్యం చేయుటకు మరింత దృఢముగా పనిచేయాలని తెలిపారు. అనంతరం పదోన్నతి పొందిన సిబ్బందికి నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను స్వయముగా అందజేశారు , ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా.కే.ఫక్కీరప్ప, ఐ.పీ.ఎస్. డీసీపీ-02 , డీ.సీ.పీ(క్రైమ్స్) , నగర పోలీసు ఉన్నతాధి కారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి తో జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వక భేటీ



**విశాఖ సిటి, పెన్ పవర్,జులై 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి యు. దుర్గాప్రసాద్ తో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మ ర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉదయం విశాఖపట్నంలోని సర్క్యూట్ హౌస్ కు చేరుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరి ధర్, పోలీస్ కమిషనర్ ఎస్. బాగ్చిలతో పాటు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగు చ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. వివిధ అంశాలపై కాసేపు మాట్లాడారు.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం



**సింహాచలం, పెన్ పవర్, జూలై 13**

శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో అప్పన్న స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



## డాక్ యార్డ్ ఉద్యోగులకు అండగా ఉంటాం

### ఎమ్మెల్యే గంటా, గణబాబులకు ఘన సత్కారం





**విశాఖపట్నం, పెన్ పవర్, జులై 13**

నేవెల్ డాక్ యార్డ్ కేటిబి ఉద్యోగుల అసోసియేషన్ పెండింగ్ సమస్యల పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణబాబు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. నేవల్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు బత్తుల చిరంజీవి ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, శాసన సభ్యులు గణబాబు లను ఆదివారం వారి నివాసంలో మర్యాద పూర్వకముగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులంతా వారికి సింహాద్రినాధుని చిత్రపటాల అందజేసి ఎమ్మెల్యే లను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలపై ఆధారపడకుండా ఉద్యోగులంతా స్వతంత్రంగా డాక్ యార్డ్ కు సంబంధించి సామాజిక భవనం, కళాక్షేత్రం నిర్మించుకోవడం గొప్ప విషయమని అందుకు కృషి చేసిన సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు సూచించిన సమస్యలను, పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వపరంగా త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెటిబి అసోసియేషన్ సభ్యులు .....సన్యాసిరావు,శ్రీనివాస్, రాజెకుమారె, రమణ,వెంకటేష్, బి. ఎస్.నాయుడు,శ్రీహరి,రాజు, ఇంకా ఇతర కెటిబి సభ్యులు.

## గిరిప్రదక్షిణకు ముందే బి.ఆర్టి.ఎస్ పనులు పూర్తి కావాలి

### కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**విశాఖ సిటి, పెన్ పవర్ జూలై 13**

సింహాచలం పుణ్యక్షేత్రం లో 20 న జరగనున్న గిరి ప్రదక్షిణ కు ముందే బి.ఆర్.టి.ఎస్ పనులు పూర్తిచేయా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జీవీఎంసి అధికారులను ఆదేశించారు.గిరి ప్రద క్షిణ ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా అడవివరం జంక్షన్ నుంచి పాత గోశాల వరకు జిల్లా కలెక్టర్ శనివారం పర్యటించి, బి.ఆర్.టి.ఎస్ రహదారి పనులను స్వయంగా పరిశీలించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20 న జరగనున్న గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి లక్షల సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉంద న్నారు. కావున ఆ సమయానికి ముందుగానే మిగిలిన బి.ఆర్.టి.ఎస్ రహదారి పనులు పూర్తి కావాలన్నారు. రహదారి పనులతో పాటు అవసరమైన విద్యుత్ దీపాలను సిద్ధం చేయాల న్నారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు రహదారిలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. రథం ఏర్పాట్లను గురించి ఈ.ఓను అడిగి తెలు సుకున్న కలెక్టర్ తొలిపావంచ వద్ద భక్తులు కొబ్బ రికాయలు కొట్టి గిరి ప్రదక్షిణలో భక్తులు పాల్గొ ననున్నందున, అక్కడ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా గట్టి పోలీస్ బందో బస్తు, క్యూలై న్లు ఏర్పాటు చేయాలని సింహాచలం దేవస్థానం ఆలయ ఈ.ఓ ఎస్.శ్రీనివాసమూర్తిని ఆదేశించా రు. గిరి ప్రదక్షిణపై మరలా సమావేశం ఏర్పాటు చేస్తామని, ఈలోగా పెండింగ్ పనులన్నీపూర్తి కావాలన్నారు. ఈ పర్యటనలో సింహాచలం దేవస్థానం కార్యని ర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, జీవీఎంసీ చీఫ్ ఇంజనీర్ రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్,ఎస్.ఈ వినయ్ కుమార్, సింహాచలం దేవస్థానం ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ముంచంగిపుట్టు సిహెచ్‌సి లో

## 15,16 తేదీలలో క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు

### మండల ప్రజలు సద్వినియోగం చేసుకోండి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 13.**

ముంచంగిపుట్టు సిహెచ్ సి లో 15, 16 వ తేదీలలో క్యాన్సర్ ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడుతుందని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని శనివారపు వారపు సంతలో వైద్య సిబ్బంది ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, క్యాన్సర్ ప్రమాదకారే కానీ ముందస్తు గుర్తింపు ద్వారా అది ప్రాణాంతకం కాదన్నారు. శరీర భాగంలో గడ్డలు ఏర్పడడం, గొంతులో దీర్ఘకాల గరగర, మింగడంలో ఇబ్బంది, దీర్ఘకాల అజీర్తి, ఆకారణంగా రక్తస్రావం, శరీర బరువులో అర్థం కానీ మార్పులు వంటి లక్షణాలున్న వారు తప్పకుండా ఈ నెల 15, 16 తేదీలలో ముంచంగిపుట్టు సి.హెచ్.సి లో క్యాన్సర్ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై ముందస్తు అవగాహన లేక ప్రజలు తమ ప్రాణాలను కోల్పోతున్నారని, ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, గర్భశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి క్యాన్సర్ వ్యాధులకు దేశంలో అత్యధిక జనాభా గురవుతునట్టు తెలిపారు. ఈ శిబిరాల ద్వారా క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కలిగించడం, సకాలంలో వాటిని గుర్తించి వైద్య సేవలు అందించి వాటిని నయం చేయడం వంటి ప్రక్రియలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత వైద్య పరీక్షలు క్యాంపును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది ప్రకటన చేశారు.



## "కొయ్యూరు"లో క్రైస్తవ సువార్త "ప్రచార ర్యాలీ"



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 13**

మండల కేంద్రంలో శనివారం క్రైస్తవ సువార్త ప్రచార ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ దేవుడిని నమ్ముకుంటే, ఆ దేవుడే మనల్ని రక్షిస్తాడని, ఆ దేవుడు ఏసుక్రీస్తు అంటూ పాటలు వాక్యంతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులైన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు చెందిన పలువురు ఉద్యోగులు, కొయ్యూరు ఏరియాకు చెందిన సువార్త బృందం పాస్టర్లు గ్రేస్ రాజ్, కార్యదర్శి డి జాన్సన్, జాయింట్ ట్రెజరర్ ఏ గోవింద్, అలాగే జయకుమార్, బివి స్వామి, డి స్వంపు రాణం, ఎం దేవానంద్, పలువురు స్థానిక చర్చ్ కమిటీ సభ్యులు పాల్గొని సుమారు 100 మంది నిరుపేద కుటుంబాలకు బియ్యం తదితర నిత్యవసర సరుకులు అందించారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ హార్టికల్చర్ మండల ప్లాంటేషన్ అధికారిక రాంప్రసాద్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 13**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ హార్టికల్చర్ మండల ప్లాంటేషన్ సూపర్వైసింగ్ అధికారిగా చల్లంగి రాంప్రసాద్ నియమితులయ్యారు.నేటి నుండి హార్టికల్చర్లకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు ఈయన చూడనున్నారు. కాగా గూడెం కొత్త వీధి మండలానికి సుమారు 800 ఎకరాలు 800 మంది లబ్ధిదారులు హార్టికల్చర్ సాగు చేయనున్నారు.

## బాధిత కుటుంబానికి సేవాస్ఫూర్తి వితరణ




**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 13**

అత్యంత దీనమైన స్థితి లో ఉన్న ఓ కుటుంబానికి ప్రతి నెలా ఆహారపదార్థాలు అందించడానికి రవీంద్ర నగర్ కేంద్రంగా సేవలందిస్తున్న సేవాస్ఫూర్తి సంస్థ ముందుకు వచ్చింది. ముఖ్యంగా వారి కడుపు నింపడానికి ప్రతి నెలా ఆహారపదార్థాలు అందించాల్సి ఉంది. ముడసర్లోవ దరి రాధాకృష్ణ నగర్ లో ఉంటున్న ఈ కుటుంబంలో పండా నాగమణి అనే మహిళ తీవ్ర అనారోగ్యం తో మంచం పై ఉంది. సమీపంలో ఉంటున్నవారు ఇస్తున్నది తింటూ జీవనం సాగించేవారు. ప్రస్తుతం ఇబ్బంది పడుతున్నారు. సేవా స్ఫూర్తి తరపున ప్రతి నెలా 25 కిలోల బియ్యం, ఇతర కిరాణా సామగ్రీ ఈ నెల నుంచి ఆమెకు కూడా ఇస్తున్నట్లు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు తెలిపారు. సేవాస్ఫూర్తి సభ్యులు ఎమ్. ప్రకాష్ పాత్రుడు,పద్మాజీ,నందు, నానాజీ,గోవింద్,ఒమ్మి పోలారావు,ఈగల కొండలరావు,నంభారు గోపి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు రంపచోడవరంలో "మీకోసం"

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై13**

ఈ నెల 15వ తేదీ సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి శుక్రవారం పాడేరులో జరుగుతున్న మీకోసం కార్యక్రమానికి చింతూరు రంపచోడవరం డివిజన్ల నుండి కూడా ఫిర్యాదుదారులు వస్తున్న నేపథ్యంలో వారికి ఇబ్బంది లేకుండా రంపచోడవరం లోనే ఈ సోమవారం మీకోసం కార్యక్రమానికి హాజరై ఫిర్యాదులు స్వీకరిస్తామని కలెక్టర్ వివరించారు.ఆయా డివిజన్లోని మండలాల ప్రజలు సోమవారం కలెక్టర్ ను కలిసి ఫిర్యాదులు అందజేయవచ్చని, అందిన ఫిర్యాదులపై తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# చోరీ సొత్తు రికవరి





## పెందుర్తి చోరీ కేసు నిందితులు అరెస్ట్ -క్రైమ్ డి సి పి వెంకట రత్నం

**విశాఖ సిటి, పెన్ పవర్, జులై 13**

వెస్ట్ సబ్ డివిజన్ పరిధిలో ఒక చోరీ కేసు చేదించామని డి సి పి (క్రైమ్) పీ.వెంకట రత్నం తెలిపారు. ఆమె శనివారం నగర పోలీసు కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడా రు. అంతరాష్ట్ర నిందితుడు గెద్దెల శ్రీనివాస రెడ్డి (53) విశాలాక్షి నగర్ సహా కొన్ని ప్రాంతాల్లో ఏడు నే చేశాడు అని తెలిపారు. ఇతను 2022 లో ఒక బైకు చోరీ, చేశారు. కొన్ని కేసుల్లో 13 నెలలు జైలు శిక్ష అనుభవించాడు. ఇతను గతం లోగాజువాక దరి మింది లో నివాసం వుండే వాడు.అప్పుడు నాలుగు కేసుల్లో శిక్ష పడింది. ఇతను 2023 లో జైలు నుంచి విడుదల అ య్యాడు. ఇతను తెలంగాణ రాష్ట్రం యాదాద్రి జిల్లా భువన గిరిలో నివాసం వుంటున్నాడు. జైలులో సాయితో స్నేహం చేసి నేరాలు చేస్తు న్నాడు.ప్రహ్లాద పురం లో ఒక ప్రొఫెసర్ తీర్థ యాత్రలు వెళ్లి వచ్చాక ఇంట్లో దోపిడీ జరిగిందని ఫిర్యాదు అందింది. 403 గ్రాముల బంగారం 2620 గ్రాముల వెండి చోరీ జరిగింది అని కేసు నమోదు చేశారు.నిందితులు నుంచి 235 గ్రాముల బంగారం, 1935 గ్రాముల వెండి బైకు రికవరీ చేశాం. నిందితుని స్వంత ఊరు గుంటూ రు. హైదరాబాద్ వెళ్లి క్లీనర్ వంటి ఉద్యోగాలు చేసే వాడు. ఇతను మీద మొత్తం 17 కేసులు గతంలో వున్నాయి. గెద్దెల శ్రీనివాస రెడ్డి (53) కి జైలులో సాయి కుమార్ తో పరిచయం జరిగిం ది. ఇద్దరు కలిసి నేరాలు చేశారు. మింది లో ఇతనికి దేవితో పరిచయం జరిగింది. కొంత సొత్తు ను దేవి వద్ద, రికవరి చేశాం అన్నా రు.కాగా, పెందుర్తి లో మొత్తం నలుగురిని అరెస్ట్ చేశాము అన్నారు. మీడియా సమావేశంలో వెస్ట్ ఎసిపి (క్రైమ్ )సీ హెచ్. శ్యామల రావు, వెస్ట్ క్రైమ్ సీ ఐ ఎన్ శ్రీనివాస రావు, పెందుర్తి క్రైమ్ ఎస్ ఐ రుక్మాంధ రావు,హెచ్ సి నాగ రాజు, పీ సీ జీ. శివ కృష్ణ, పీ సి పైడి రాజు పాల్గొన్నారు.

# జంగిల్ క్లియరెన్స్ చేస్తుండగా ఎలక్ట్రికల్ అధికారుల నిర్లక్ష్యం వలన గిరిజనుడు మృతి



**చింతపల్లి జులై 12 పెన్ పవర్**

చింతపల్లి మండలం, లంబశింగి పంచాయతీ, చిన్నరాజుపాకలు గ్రామం లో ఈరోజు జంగిల్ క్లియరెన్స్ చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి. రాజుబాబు అనే గిరిజ నుడు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానిక లైనమెన్ తీసుకోకుండా కరెంట్ ఆఫ్ చేసేము, తుప్పలు నరకండి అని చెప్పడంతో రోజు కూలీ అయిన రాజుబాబు మరియు ఇతరులు తుప్పలు నరకడం స్టార్ట్ చేసేరు. మృతుడు రాజుబాబుని ఐరన్ నిచ్చెన సహాయంతో చెట్టు పైకి ఎక్కించి చెట్టుకొమ్మలు నరుకుతుండగా కొమ్మలు తీగలకి తగిలి ఐరన్ నిచ్చెనకి కరెంట్ పాస్ అయ్యి ఒక్కసారిగా మంటలు వచ్చి కింద పడిపోయి చనిపోయారు. అక్కడ ఉన్న లైనమెన్ తప్పుదోవ పట్టించి కరెంట్ ఆపకుండా ఆపేనని చెప్పి పని చేయించడం వలనే ఇలా జరిగిందని భార్య, పిల్లలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. నిర్లక్ష్యం వహించిన ఎలక్ట్రికల్ లైనమెన్ మీద చర్యలు తీసుకోని గిరిజన కుటుంబానికి న్యాయం చేయమని అల్లూరి జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నారు. మృతినికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

# ప్రజా విన్నతులను స్వీకరించిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్





**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 13**

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో పలువురు కూటమి నాయకులు ప్రజలు వివిధ సంఘాల పెద్దలు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ కొందరు నియోజకవర్గ పరిధిలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చి వినతి పత్రాలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఆయన ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించమని ఆదేశాలు జారీ చేశారు అదేవిధంగా పలు కార్యక్రమాలకు పాల్గొన్న వలసిందిగా కోరారు.

# శ్రీ స్వామివారి సహస్రనామార్చన

**సింహాచలం, పెన్ పవర్, జూలై 13**

శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.





# చంద్రబాబు నెల రోజుల పరిపాలన భేష్

### రాజధాని లేని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చరిత్ర కెక్కిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి -తెదేపా నాయకుడు గణపతి



**చింతపల్లి జులై 13 పెన్ పవర్**

అనుభవమున్న ముఖ్యమంత్రిగా నాల్గవ సారి అధికారం చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు నెల రోజుల పరిపాలన భేష్ అని తెదేపా నాయకుడు గణపతి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని రెండుగా చేల్చినప్పటికీ, 2014 లో తాత్కాలిక రాజధానిని ఏర్పాటు చేసుకుని సుపరిపాలన అందించారన్నారు. 2019 లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం ప్రజా వేదిక కూలకొట్టడం మొదలుకొని, నవరత్నాల పేరుతో ప్రజలను నయవంచనకు గురి చేశారన్నారు. అభివృద్ధిని విస్మరించి వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమం ముసుగులో సర్వం దోచుకున్నారన్నారు. అధికార గర్వంతో వై నాట్ వన్ సెవెంటీ ఫైవ్ అనే నినాదాన్ని అందుకున్న వైకాపాను వివేకంతో ఆలోచించిన విజ్ఞులైన ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో వైకాపాకు సరైన గుణపాఠం చెప్పారన్నారు. గడచిన ఐదేళ్లు మూడు రాజధానుల పల్లవి అందుకుని, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్లో పరిపాలన సాగించిన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిత్ర కెక్కారన్నారు. ఎన్ డి ఏ కూటమి సారధ్యంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన తెదేపా ప్రభుత్వం అనుభవజ్ఞుడైన నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన నెల రోజులలోనే సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు బేష్ అన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే మెగా డియస్సీ దస్త్రంపై తొలి సంతకం పెట్టడం మొదలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, సామాజిక పెన్షన్ల పెంపు, రాజధాని అమరావతి నిర్మాణ పనుల అమలు, ఉచిత ఇసుక విధానం ఇలా ఎన్నో ప్రజోపయోగ నిర్ణయాలతో ప్రజా రంజక పరిపాలన చేస్తున్న చంద్రబాబు నాయుడు విధానాలను ప్రతి ఒక్కరూ ప్రశంసించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రాబోయే వర్షాలను దృష్టిలో పెట్టుకొని.. బుచ్చిరాజుపాలెం కాలవను పరిశీలించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 13**

రాబోయే వర్షాలను దృష్టిలో పెట్టుకుని బుచ్చిరాజుపాలెం ఎన్.ఏ.డి, కరాస మురుగు కాలువలను పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు. బాజీజంక్షన్, బుచ్చిరాజుపాలెం, ఎన్ఏడి జంక్షన్ వద్ద రైల్వే ఆర్ఓబి నుంచి గణేష్ నగర్ వెనక రైల్వే ట్రాక్ నుంచి సంపత్ అపార్ట్మెంట్, తారకరామా అపార్ట్మెంట్, కరాస ప్రియాంకకాలనీ, శ్యామ్ నగర్ కాలనీ మీదుగా కంచరపాలెం వరకు మురుగునీరు నిలవుండి, సీజన్ వ్యాధులు ప్రబలడానికి ప్రధాన కారణమైన ప్రాంతాల్లో ముఖ్యంగా రైల్వే స్థలంలో రైల్వే ఇంజనీరింగ్ అధికారులు మరియు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించారు. సరైన డ్రైనేజ్ సిస్టం లేనందు వల్లనే ఈ మురుగు నీరు చేరి స్తబ్దుగా (స్టాగ్నెట్) ఉండిపోతుందని, అందుకే ఈ దీర్ఘకాల సమస్యకు పూర్తి స్థాయిలో శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేతో పాటు 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వార్డ్ ప్రెసిడెంట్ ఎలమంచిలి ప్రసాద్, జిల్లా నాయకులు మల్ల అప్పారావు, వై.తిరుమలరావు, 52వ వార్డు ప్రెసిడెంట్ వాసుదేవరావు, వార్డ్ సెక్రటరీ పాల శ్రీను, పెంటకోట అజయ్ బాబు మరియు వార్డు నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా కూమింగ్లో బయటపడ్డ పేలుడు పదార్థాలు

### డంపుకు ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్న పోలీసులు





**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 13**

అల్లూరి సీతారామరాజుజిల్లా, కొయ్యూరు మండలం, బుదరాళ్ళ పంచాయితీ, మంప పోలీస్ స్టేషన్ పరిధిలో గల కన్నవరం గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న పోలీసులకు జులై 12 శు క్రవారం పోలీస్ పార్టీలను హత్యమార్చాలనే ఉద్దేశ్యంతో నిషేధిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ పెట్టిన ప్రేలుడు పదార్థాలతో కూడిన డంపును పోలీసులు వెలికి తీశారు. అందులో లభించిన వస్తువుల్లో ప్రేలుడు పదార్థాలు, బ్లాస్టింగ్ చేయుటకు వాడే ఎలెక్ట్రికల్ వస్తువులు మరియు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నిషేధిత మావోయిస్టు పార్టీ భావజాలంతో కూడిన విప్లవ సాహిత్యం ఉన్నాయని తెలిపారు. ఈ ప్రేలుడు పదార్థాలు మావోయిస్టులకు ఎలా లభించాయనే కోణంలో దర్యాప్తు జరుగుతున్నదని, పరిసర ప్రాంతాలలో ఆధారాల కొరకు గాలింపు కొనసాగుతున్నదని, పోలీసువారు స్వాధీనపరచుకున్న డంప్ లో ఈ క్రింది తెలుపబడిన వస్తువులు ఉన్నాయని కార్డెక్స్ వైరు - రెండు కేజీలు నలుపు రంగు ఎలెక్ట్రికల్ వైరు కట్ట - 1, ఎరుపు రంగు ఎలెక్ట్రికల వైరు కట్ట - 1, ప్లగ్గులు -5 స్విచ్ లు -2 , కట్టింగ్ ప్లేయర్ -1, చిన్న బ్యాటరీ - 01, బూట్లు - 1 జత , ఎంసీల్ పాకెట్లు - 5, ఎరుపు రంగు ప్లాస్టిక్ టేపు - 1, పెద్ద సైజు నలుపు రంగు టార్పులిన్ టెంట్లు - 2, నిషేధిత మావోయిస్టు సాహిత్యం, సెంట్రల్ మిలిటరీ క్యాంప్ నోట్ బుక్ - 1, ఏవోబి కమిటీ బుక్ - 1, కోబో గ్లో యూజర్ గైడ్ - 1 స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహీన్ సిన్హా మరియు చింతపల్లి అడిషినల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ అభివృద్ధికి ఆటంకం కలిగించే ఇటువంటి హింసాత్మక విధానాలకు మావోయిస్టులు ఇప్పటికైనా స్వస్తి పలికి జనజీవన స్రవంతిలో కలవాలి. గిరిజనులకు ఉపయోగపడని మావోయిస్టు విప్లవం స్థానంలో నిజమైన విప్లవం రావాలి, ప్రతి గిరిజన బిడ్డ కి చదువుకొనే అవకాశం కలగాలి. వ్యవసాయంలో విప్లవం రావాలని, మంచి పంటల్ని పండించగలగాలని, గంజాయి లాంటి సమాజాన్ని నిర్వీర్యం చేసే పంటల నుండి దూరం చేయాలన్నారు. విద్య మరియు వైద్యంలో విప్లవం రావాలని, నకిలీ వైద్యులు, మూఢ నమ్మకాలనుండి విముక్తి చేసుకో గలిగే చైతన్యం గిరిజనులలో కలగాలని, అందుకు గిరిజన ప్రజలందరూ నిషేధిత మావోయిస్టు పార్టీ భావజాలానికి దూరంగా ఉంటూ అభివృద్ధికి పాటు పడాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా అల్లూరి జిల్లా గిరిజనులందరూ వారి సమస్య ఏదైనా, అది రోడ్డు, వైద్యం, ఉద్యోగాలు పంట రుణాలు మరే సమస్య అయినా నేరుగా పోలీసువారిని సంప్రదించి సహాయం పొందగలరని హామీ ఇచ్చారు.

# మా ప్రశ్నకు బదులేది అమర్

### విస్సన్నపేట భూముల కథేంటి అమర్?
### ఐదేళ్లలో అనకాపల్లికి ఏం చేశావ్
### కనీసం జనం దాహార్తిని తీర్చావా?
### జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



**విశాఖ తూర్పు పెన్ పవర్,జూలై 13**

ఐదేళ్లలో ఓ ఎమ్మెల్యేగా అనకాపల్లికి ఏం చేశారో చెప్పాలంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ప్రశ్నించారు. ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ అమర్ కనీసం అనకాపల్లి వాసుల దాహార్తిని కూడా తీర్చలేపోయారని, పోలవరం కుడి కాలువ నిర్మించలేకపోయారని గుర్తు చేశారు. విస్సన్నపేట భూముల కథేంటో చెప్పాలని, 600ఎకరాల భూముల్ని కొట్టేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే రూ.800కోట్లతో 93కి.మీ మేర పోలవరం ఎడమ కాలువ నిర్మాణం ద్వారా అనకాపల్లికి నిరంతరం నీళ్లిచ్చేలా సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి సీఎం చంద్రబాబు ఇటీవల పర్యటనపై మాట్లాడే నైతిక హక్కు గుడివాడకు లేదన్నారు. అనకాపల్లి జిల్లాకు టూరిస్ట్ వీసా మీద వెళ్లిన అమర్ నెలనెలా రూ.25లక్షల్ని సమీపంలో ఉన్న క్వారీల నుంచి కమీషన్లు మెక్కారని ఆరోపించారు. అనకాపల్లి%తత%చోడవరం రహదారి చూస్తే అమర్ ఏం చేశారో తెలిసిపోతుందన్నారు. అమర్ కుటుంబానికి చంద్రబాబు ప్రసాదించిన గత జీవితాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.

**ఐటీ కంపెనీలన్నీ పోయాయ్**

ఈ ఐదేళ్లలో ఐటీ మంత్రిగా వెలగపెట్టిన అమర్ విశాఖలోని ఐటీ హిల్స్లో ఇన్నోవేషన్ సెంటర్ను ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చాలని, అక్కడి కంపెనీలన్నీ తరలించేశారని మూర్తి యాదవ్ మండిపడ్డారు. విశాఖే రాజధాని అని చెప్పి ఎన్ని భూముల్ని దోచేశారో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో అత్యధిక ఓట్ల తేడాతో ఓడిపోయిన వ్యక్తి చంద్రబాబును ప్రశ్నించే స్థాయికి రాలేవన్నారు.

# కలిసి పని చేద్దాం

## ప్రజలకు మెరుగైన సేవలందిద్దాం

### కే.జీ. హెచ్ పర్యటనలో వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్

### సి.టి.ఎం.ఆర్.ఐ. స్కానింగ్ సెంటర్ల పరిశీలన, సేవలపై ఆరా







**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 13**

అందరం కలిసి సమష్టిగా పని చేద్దామని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిద్దామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కే.జీ.హెచ్. ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సి.టి.ఎం.ఆర్.ఐ. స్కానింగ్ సెంటర్లను పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు.పర్యటనలో భాగంగా సూపరింటెండెంట్ కార్యాలయ పరిధి లోని సమావేశ మందిరంలో కే.జీ.హెచ్.లోని వివిధ విభాగాల అధిపతులతో సమావేశమ య్యారు. అక్కడున్న పరిస్థితులను తెలుసుకు న్నారు. కేజీహెచ్ లోని వార్డులు, ఇన్ పేషంట్స్, ఔట్ పేషెంట్స్, మందుల వినియోగం, ఉద్యోగుల సంఖ్య తదితర అంశాలను అడిగి తెలుసుకు న్నారు. సమావేశంలో భాగస్వామ్యమైన కే.జీ. హెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఏ.ఎం.సి ప్రిన్సిపాల్ జి. బుచ్చిరాజు అక్కడి పరిస్థితుల గురించి వివరించారు.కే.జీ.హెచ్ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలలోని ప్రజలకు అందుతున్న సేవలపై కూలంకషంగా చెప్పారు. ఈ సందర్భంగా వైద్యాధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. అందరూ సమయపాలన పాటించాలని, ప్రజలు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. బాధ్యతగా పని చేయాలని, అందరూ సమన్వయంతో వ్యవహ రించాలని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని వాటి పరిష్కా రానికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతా నని అన్నారు. కేజీహెచ్ అభివృద్ధికి తనవంతు గా కృషి చేస్తానని, వైద్యులకు అన్ని విధాలుగా సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. కె. శివానంద, ఏఎంసి ప్రిన్సిపాల్ జి. బుచ్చిరాజు, వివిధ విభాగాల హెచ్.ఓ.డి.లు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## తెదేపా రాష్ట్ర అధ్యక్షులు

# పల్లాకు శుభాకాంక్షలు


### తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



**కందుకూరు పెన్ పవర్, జూలై 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. 2019 నుండి 2024 వరకు తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలిచిన వారిని , మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం శాయశక్తుల శ్రమించిన వారిని గుర్తించి వారికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసి విజ్ఞప్తి చేసినట్లు మోషే మీడియాకు తెలియజేశారు. స్పందించిన అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ , పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారని మోషే తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును కలిసిన వారిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ తదితరులు ఉన్నారు.

# గరుడ సేవలో శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి





**సింహాచలం, పెన్ పవర్, జూలై 13**

శ్రీ వరహా లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో శ్రీ స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# నేడు శివం నిత్య అన్నదాన క్షేత్రం 2వ వార్షికోత్సవం..

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జూలై,13**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని శివం నిత్య అన్నదాన క్షేత్రం రెండవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం 12 గంటలకు సంతపేటలోని శివం శరణాలయం లో కేక్ కటింగ్ నిర్వహించి అన్నదానం చేపడుతున్నట్లు శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తప్పక హాజరు కావాలని కోరారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వండి

### గృహనిర్మాణశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి






**కొయ్యూరు, పెన్ పవర్ జులై 13**

పదిహేనేళ్ళు గా గృహనిర్మాణశాఖ లో కాంట్రాక్ట్ పద్ధతి లో వర్క్ ఇన్స్పెక్టర్లు గా, ఏ ఈ లు, డేటా ఆపరేటర్స్ గా పనిచేస్తున్న తమను గుర్తిస్తూ రెగ్యులర్ చేసి ఆదుకోవాలని ఆయా కాంట్రాక్ట్ గృహ నిర్మాణశాఖ ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అల్లూరి జిల్లా 24 మండలాల్లో గృహ నిర్మాణశాఖ లో కాంట్రాక్ట్ పద్ధతి లో పనిచేసే ఉద్యోగుల సంఘ సమావేశం శనివారం కృష్ణదేవిపేట లో స్థానిక అల్లూరి పార్క్ లో నిర్వహించారు. జిల్లా లో 24మండలాల నుండి 60 సభ్యులతో కూడిన సమావేశం లో స్థానిక ఇంచార్జి గృహనిర్మాణశాఖ మండల ఏ ఈ గోవింద్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలనుండి గృహ నిర్మాణశాఖ లో కాంట్రాక్ట్ బెస్ లో నియమితులైన తమకు ఇప్పటి వరకు శ్రమకు తగిన వేతనం ఇవ్వలేదన్నారు. నిత్యం గ్రామాల్లో పనిచేసే మాకు ప్రభుత్వం ఇచ్చే నెల వారి జీతం ఏమాత్రం కిట్టిబాటు కాలేదన్నారు. గత పదేళ్లు గా మారిన ప్రభుత్వలాన్ని రెగ్యులర్ చేస్తామని హామీలిచ్చిన ఏ ఒక్క ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఎన్నికలు ముందు తమ సమస్య ను ప్రస్తుతం ప్రభుత్వం లో డిప్యూటీ సి ఎం కు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కు స్వయంగా తెలియజేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ తో పాటు గృహ నిర్మాణశాఖ ఉన్నతాధికారులు, గృహ నిర్మాణశాఖ మంత్రులు ఇప్పటికైన తమ భాదలు అర్ధం చేసుకుని సమాన పనికి సమాన వేతనం అందించాలని, 15ఏళ్లుగా పనిచేసే హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ ఏ ఈ లను రెగ్యులర్ చేయాలని వారంతా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో సంఘ నాయకులు ఈశ్వరరావు, కోటేశ్వరరావు, శ్రీనివారావు, రాజశేఖర్ బాబు, నాగేశ్వరావు, (మావయ్య లు )తదితరులు పాల్గొన్నారు. **గృహ నిర్మాణశాఖ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక...:** అల్లూరి జిల్లా గృహ నిర్మాణశాఖ నూతన కార్యవర్గం శనివారం స్థానిక అల్లూరి పార్కో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా గృహ నిర్మాణశాఖ అధ్యక్షులు గా ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు గా రాజేశ్వరబాబు,సెక్రటరీ గా కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు గా గౌరిశంకర్, కన్వీనర్ గా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ గా రామ నాగార్జున, అడ్వజర్ గా రాజబాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గా, సూరిబాబు, రమణబాబు, నాగేశ్వరావు, ప్రశాంత్, శివ, సింహాద్రి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధ్యక్షులు గోవింద్ తెలిపారు.

## త్రిబుల్ ఐటీ లో జరుగుతున్న

# అసాంఘిక కార్యక్రమాలపై విచారణ జరపాలి..

### ఆర్ ఎస్ యు డిమాండ్..



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,13**

ఒంగోలు త్రిబుల్ ఐటీలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ కలిసి ఆర్ ఎస్ యు బృందం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ఉన్నత చదువులకు నిలయమైన ఒంగోలు త్రిబుల్ ఐటీ లో గంజాయితో పాటు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని కలెక్టర్, ప్రభుత్వం చొరవ తీసుకొని విచారణ జరపాలని ఆర్ ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో త్రిబుల్ ఐటీ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆ కారణంగానే త్రిబుల్ ఐటీలో విద్యార్థులు క్రమశిక్షణ తప్పి చెడు అలవాట్లు బానిసయ్యారని తెలిపారు. ఇప్పటికీ అయినా జిల్లా కలెక్టర్ కు జోక్యం చేసుకొని త్రిబుల్ ఐటీ లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోనీ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని తెలిపారు.లేకుంటే జిల్లా వ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అవినాష్ స్థానిక నాయకులు శ్రీను,వాసు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

### అన్ని మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయండి

### జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 13**

జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు,సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు.ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ తన సూచనలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనుకోని సంఘటనలు సంభవిస్తే కలెక్టర్ కార్యాలయమునకు తెలియజేయాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.

